
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 88 | మంగళవారం 30 జూన్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# అనంతలో రాష్ట్రపతి పర్యటనకు సర్వం సిద్ధం



**జులై 01న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అనంతపురం జిల్లా పర్యటన..**

**ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న భారత రాష్ట్రపతి**

**అంకుశం న్యూస్‌అనంతపురం, జూన్ 30:**

జులై 01వ తేదీన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అనంతపురం జిల్లా పర్యటనకు వస్తున్నారని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాష్ట్రపతి జులై 01వ తేదీన బుధవారం ఉదయం 09:30 గంటలకు కర్నాటకలోని బెంగళూరు ఆర్.హాల్ విమానాశ్రయం నుంచి బయలుదేరి హెలిక్యాప్టర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లాలోని కేంద్ర విశ్వవిద్యాలయం యొక్క హెలిప్యాడ్ వద్దకు - మిగతా2లో



## రెండేళ్ల కాలంలో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం: టీజీ భరత్

**ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టుల విలువ రూ. 11.77 లక్షల కోట్లుగా ఉందన్న భరత్**

**ఈ ప్రాజక్టుల వల్ల దాదాపు 10.32 లక్షల ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి**

**యువతను పారిశ్రామికవేత్తలుగా మార్చడం ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి**

ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే పారిశ్రామిక అభివృద్ధికి ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం అత్యంత వేగంగా అడుగులు వేస్తోందని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు. గత రెండేళ్ల కాలంలోనే రాష్ట్రం సుమారు రూ.20 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడంలో విజయవంతమైందని, ఇందులో రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ఆమోదించిన ప్రాజెక్టుల విలువ రూ.11.77 లక్షల కోట్లుగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో దాదాపు 10.32 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మొత్తం పెట్టుబడుల్లో ఏపీ వాటా 24.3 శాతానికి చేరుకుందని, పారిశ్రామిక అనుమతులను వేగంగా ఇస్తూ రాష్ట్రం 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మంత్రి వివరించారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చేలా క్వాంటం వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, స్పేస్ అండ్ డ్రోన్ సిటీ, స్టీల్ ప్లాంట్లు వంటి అత్యాధునిక రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. యువతను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం 'ఒక కుటుంబం -- ఒక పారిశ్రామికవేత్త' అనే వినూత్న విధానాన్ని తీసుకొచ్చిందని మంత్రి చెప్పారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతలోని సరికొత్త ఆలోచనలను, ప్రతిభను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. శ్రీహరికోటను కేంద్రంగా చేసుకుని స్పేస్ సిటీతో పాటు స్పేస్ టూరిజాన్ని కూడా



ప్రోత్సహిస్తున్నామని మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా రూ.500 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 'భవ్య' పార్కుల్లో కనీసం 3 నుంచి 4 పార్కులను ఏపీకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని... ఎయిర్‌స్పేస్, డిఫెన్స్ రంగాల్లో రూ.10 వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టేందుకు పలు అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయని వెల్లడించారు.

## హనుమంత వాహనంపై శ్రీ కోదండరాముడి అలంకారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి

**రామనామ స్మరణల మధ్య భక్తులను కటాక్షించిన కలియుగ ప్రత్యక్ష దైవం**

**అప్పలాయగుంట బ్రహ్మోత్సవాల్లో ఆధ్యాత్మిక వైభవం**

**అంకుశం న్యూస్ తిరుపతి జూన్ 30**



అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారు హనుమంత వాహనంపై శ్రీ కోదండరామ అలంకారంలో దివ్యమంగళ విహారం చేస్తూ భక్తులకు అభయప్రదానమిచ్చారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన వాహనసేవలో భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ, శ్రీరామ నామస్మరణల మధ్య స్వామివారి దివ్యరూపాన్ని దర్శించుకుని పులకించిపోయారు. హనుమంతునిపై శ్రీ కోదండరాముని అలంకారంలో స్వామివారి దర్శనం భక్తులకు అపూర్వ ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది.మధ్యాహ్నం 3.00 నుంచి 4.00 గంటల వరకు పుణ్యాహవాచనం, వసంతోత్సవం నిర్వహించనున్నారు.

**రాత్రి గజవాహనంపై దివ్య దర్శనం**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి 7 గంటలకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారు గజవాహనంపై భక్తులకు దివ్య దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, ఆలయ అర్చకులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జులై 1వ తేదీన మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటన..

**అంకుశం న్యూస్‌అనంతపురం, జూన్ 30 :**



జులై 01వ తేదీన భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారు అనంతపురం జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రివర్యులు నారా లోకేష్ గారు జిల్లా పర్యటనకు రానున్నారని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రివర్యులు నారా లోకేష్ బుధవారం ఉదయం 06:30 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామం రెసిడెన్స్ నుంచి బయలుదేరి విజయవాడ విమానాశ్రయం చేరుకుంటారు. విజయవాడ విమానాశ్రయం నుంచి ఉదయం 07:20 గంటలకు బయలుదేరి ఉదయం 8:00 గంటలకు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. పుట్టపర్తి ఎయిర్పోర్ట్ నుంచి ఉదయం 8:15 గంటలకు బయలుదేరి రోడ్డు మార్గం ద్వారా ఉదయం 10:00 గంటలకు అనంతపురం జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీకి చేరుకుంటారు. ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం యొక్క మొదటి స్నాతకోత్సవానికి హాజరవుతారు. మధ్యాహ్నం 12:30 గంటలకు సెంట్రల్ యూనివర్సిటీ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 02:30 గంటలకు పుట్టపర్తి ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. మధ్యాహ్నం 02:45 గంటలకు పుట్టపర్తి ఎయిర్పోర్ట్ నుంచి బయలుదేరి తిరుపతికి మంత్రివర్యులు నారా లోకేష్ వెళతారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## అనంతలో రాష్ట్రపతి పర్యటనకు సర్వం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

10.30 గం.లకు చేరుకుంటారు. అనంతరం హెలిప్యాడ్ నుంచి బయలుదేరి ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీకి రాష్ట్రపతి చేరుకుని, ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. అనంతరం అనంతపురము ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం హెలిప్యాడ్ నుండి 12.10 గం.లకు బయలుదేరి బెంగళూరు కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుని న్యూఢిల్లీకి వెళతారని తెలిపారు.

## పుట్టపర్తి విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఘన స్వాగతం

**స్వాగతం పలికిన ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్,జిల్లా ఎస్పీ సతీష్ బాబు,**



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి : జూలై 1** అనంతపురంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరయ్యేందుకు పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ గారికి పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. బుధవారం సాయంత్రం ప్రత్యేక విమానంలో పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ గారికి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుష్పగుచ్చాలు అందజేసి ఆత్మీయంగా స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ బాబు, ఆర్డీవో సువర్ణతో పాటు ఇతర అధికారులు ,కూటమి పార్టీల నాయకులు సామకోటి ఆదినారాయణ గవర్నర్‌కు స్వాగతం పలికి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థిగా మారి.. పాఠాలు వింటున్న కలెక్టర్

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**దుమాల ఈఎంఆర్ఎస్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ తనిఖీ**

**రాజన్న సిరిసిల్ల** నిత్యం విధి నిర్వహణలో బిజీ బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విద్యార్థులకు బోధన చేస్తున్న తీరును వారితో కలిసి కూర్చుని పరిశీలిస్తూ.. పాఠ్యాంశం విన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) విద్యాలయంలో సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎకనామిక్స్ పాఠ్యాంశం ఉపాధ్యాయుడు బోధిస్తుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో కలిసి బెంచి పై కూర్చున్నారు. పాఠ్యాంశం బోధనను స్వయంగా పరిశీలించారు.పూర్తి అయిన తర్వాత దానిపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం డైనింగ్ హాల్ కు వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా.. ముందుగా మెనూ పరిశీలించి.. సిద్ధం చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం ప్రతి రోజు భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదవాలని, ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి. చదువులో రాణించి.. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. లైబ్రరీ లో పుస్తకాలతోపాటు దిన పత్రికలు చదవాలని తెలిపారు. దీంతో అన్ని విషయాలపై అవగాహన వస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. పరిశీలనలో ప్రిన్సిపాల్ ఫాతిమా, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ కు ఎంపికైన బ్రిలియంట్ పాఠశాల విద్యార్థిని

**చాగలమర్రి** : చాగలమర్రి మండల పరిధిలోని అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాల నుంచి ఒంగోలు ఐఐఐటీ లో ప్రవేశానికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని కరస్పాండెంట్ ఓ.నా. అన్సర్ భాష గారు తెలిపారు. పాఠశాల విద్యార్థిని అయిన ఐ . ఆనంద కుమారి పదవ తరగతి ఫలితాలలో 591 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానం, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలో ఉన్నత స్థాయి ర్యాంకు సాధించడమే కాకుండా ఐఐఐటీ ఫలితాలలో ఒంగోలు లో సీటు సాధించిన సందర్భంగా విద్యార్థినిని అభినందించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను, వారి కృషి మరియు పట్టుదల, మార్గదర్శకత్వం వల్ల ఈ విజయం సాధ్యమైందని భవిష్యత్తులో కూడా ఉన్నత శిఖరాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందిస్తూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం పాఠశాలలో చదువుతున్న ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థిని ఈ అద్భుత విజయం పై తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు

## అదుపు తప్పి బోల్తా పడ్డ సెలైన్ లోడ్ ఐచర్

**తుగ్గలి :** తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామం విద్యుత్ ఉపకేంద్రం మలుపు వద్ద చెన్నైకు సెలైన్ బాటిల్ లోడ్ తో వెళ్తున్న ఎంహెచ్ 04 ఎల్ఈ 3783 ఐచర్ వాహనం సోమవారం రోజున అదుపుతప్పి బోల్తా పడింది.ఐచర్ వాహనం బోల్తా పడడంతో డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయని,ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని స్థానికులు తెలియజేశారు.ఐచర్ బోల్తా పడడంతో లారీలో గల సెలైన్ బాటిల్స్ చల్లాచెదురుగా పడిపోయాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరగడానికి గల కారణాలను తెలుసుకొని విచారణ చేపట్టారు.

## ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రజావాణికి 172 దరఖాస్తుల రాక**

**రాజన్న సిరిసిల్ల** : ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 172 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. × డివిజన్ స్థాయి ప్రజావాణిలో...సిరిసిల్ల, వేములవాడలో ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సిరిసిల్ల ప్రజావాణికి మొత్తం 12 దరఖాస్తులు రాగా, అధికారులు స్వీకరించి . సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ప్రజావాణికి మొత్తం 09 దరఖాస్తులు రాగా, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి.. సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జెడ్పీ సీఈఓ వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయండి





**చల్లా రాజేంద్రప్రసాద్ గారికి ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి**

**ఉద్యాన పంటలు – ఫుడ్ ప్రాసెసింగ్ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 30** హార్టీకల్చర్ హబ్ గా మారుతున్న అనంతపురం జిల్లాలో 5రకాల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని కాంటినెంటల్ కాఫీ అధినేత చల్లా రాజేంద్రప్రసాద్ గారికి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఉద్యాన పంటలు–ఫుడ్ ప్రాసెసింగ్–అవకాశాలు" అనే అంశం పై అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆర్.కే.ఫంక్షన్ హాల్లో జరిగిన కార్య నిర్వాహక సదస్సులో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ఉద్యానశాఖ, ఎ.పి.ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, కాంటినెంటల్ కాఫీ వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కాంటినెంటల్ అధినేత చల్లా రాజేంద్రప్రసాద్, ఉద్యానశాఖ అధికారులు, పలువురు పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. ముందుగా ఉద్యానపంటల ఉత్పత్తులు, ఫుడ్ ప్రాసెసింగ్ పై ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఎమ్మెల్యే, ఎంపీ తిలకించారు. అనంతరం అక్కడే కాంటినెంటల్ కాఫీ తాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఉద్యాన పంటల ఉత్పత్తుల్లో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోందన్నారు. ఇక్కడ సాగునీటి వనరులు తక్కువగా ఉన్నప్పటికీ రైతులు ఎన్నో సాంకేతిక పద్ధతుల్లో పంటలు సాగు చేస్తున్నారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి నుంచి ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు. జిల్లాకు డ్రిప్ విధానాన్ని పరిచయం చేసింది, ఇజ్రాయల్ తరహా టెక్నాలజీతో పంటల సాగును ప్రోత్సహించింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని తెలిపారు. వైసీపీ అధికారంలో డ్రిప్ సరిగా ఇవ్వకపోవడం వలన రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలోనే 300కోట్ల రూపాయలతో డ్రిప్ రైతులకు అందించారన్నారు. ఏమారుమూల గ్రామంలో చూసినా డ్రిప్ విధానంలో సాగు కనిపిస్తుందన్నారు. జిల్లాలో నీటి కొరత లేకుండా గత టీడీపీ ప్రభుత్వంలో హంద్రీనీవా కాలువ మొదటి దశను పూర్తి చేశారన్నారు. ఇప్పుడు కూడా 3500కోట్లతో కాలువను వెడల్పు చేసి అన్ని ప్రాంతాలకు నీరు అందేలా చేస్తున్నారన్నారు. అయితే పండ్ల తోటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు లాభం రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఒక్క అరటి ఏడాదికి లక్షన్నర టన్నులు ఎగుమతి అవుతోందంటే జిల్లాలో ఏ విధంగా సాగవుతోందో తెలుస్తుందన్నారు. అయితే కొన్నిసార్లు ధరలు తగ్గిపోయిన సందర్భంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. వాటిని కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. జిల్లాలో 5రకాల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని చల్లా రాజేంద్రప్రసాద్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. రైతుల కోసం నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు ఎప్పుడు ఏర్పాటు చేసినా తమ వంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌లో కర్ణాటక ఓటర్లు

**సెడం నియోజకవర్గం నుంచి 11 వేల మంది కొడంగల్ లో ఓటర్లుగా ఉన్నారు**

**కొడంగల్ లో 22 వేల డూప్లికేట్ ఓట్లు ఉంటే, 11 వేలు కర్ణాటక ఓటర్లు ఉన్నారు.**

**సరిగ్గా అంతే మార్జిన్ తో ఆయన గెలిచారు. అంటే సీఎంకు ఈసీ ఫేవర్ చేసిందా?**

**వన్ నేషన్, వన్ ఎలక్షన్, వన్ ఓటు అనే విధానం ఉండాలి**

**తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**



**హైదరాబాద్ :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పై మాకు చాలా అనుమానాలున్నాయి. సాధారణంగా ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ ను ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి తీసుకోవాలి. కానీ 2025 జనవరి నుంచి వీళ్లు ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ పాయింట్ తీసుకుంటున్నారు. ఏటా నిర్వహించే ఎస్ఎస్ఆర్ రిఫరెన్స్ పాయింట్ అయిన జనవరి 1 వ తేదీనే తీసుకోవాలి. కానీ అలా కాకుండా గతేడాది జనవరి 1 తేదీని ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ పాయింట్ చేశారు. ఐతే మా భోదన్ లో పరిస్థితి ఎలా ఉందని తెలుసుకుంటే అక్కడ 7 వేలకు పైగా ఓట్లను తీసేశారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. వాళ్లు షిఫ్ట్ అయ్యారా, చనిపోయారా? డూప్లికేషన్ ఓట్ల అనేది ఈసీ చెప్పటం లేదు. జనవరి 1, 2025 నుంచి ఇప్పటి వరకు ఏడాదిన్నరలో ఒక్క భోదన్ నియోజకవర్గంలో 7 వేల ఓట్లు డిలీట్ అయ్యాయి. ఈ 7 వేల ఓట్లకు సంబంధించి స్పష్టమైన క్లారిటీ ఇవ్వాలని మేము ఈసీ ని కోరుతున్నాం. సినిమా యాక్టర్ ప్రకాష్ రాజ్ కి మూడు రాష్ట్రాల్లో ఓటు ఉందని చెబుతున్నారు. ఆ ఓట్లను తొలగించేందుకు ఏడు ఏళ్లు పడితే భోదన్ లో మాత్రం ఏడాదిన్నరలో 7 వేల ఓట్లు తొలగించారు. ఒక నియోజకవర్గంలో 2 శాతం కన్నా ఎక్కువ ఓట్లను తొలగించాల్సి వస్తే తొలిగించే ప్రతి ఓటరుకు మూడుసార్లు నోటీసులు ఇవ్వాలని ఈసీ నిబంధన ఉంది. కానీ ఆ విధంగా ఎవరికీ నోటీసు ఇవ్వలేదు. ఇస్తే ఈసీ దీని గురించి స్పష్టమైన సమాచారం ఇవ్వాలి. మా భోదన్ లో 7 వేల ఓట్లు తొలగించటంతో మేము మిగతా నియోజకవర్గాల్లో అలాగే జరిగిందా అన్న అనుమానంతో కొడంగల్ లో చెక్ చేశాం. అక్కడ కేవలం 808 ఓట్లు మాత్రమే డిలీట్ చేశారు. భోదన్ లో ఏడు వేలు ఎలా? కొడంగల్ లో 8 వందలు మాత్రమే ఎలా? కొడంగల్ లో దాదాపు 22, 433 డూప్లికేట్ ఓట్లు కూడా ఉన్నాయి. అందులో దాదాపు వెయ్యి వరకు మేము ప్రింట్ తీశాం. 2018 లో కొడంగల్ ఉన్న ఓట్ల సంఖ్యతో పోల్చుకుంటే 2023 నాటికి దాదాపు 30 వేల ఓట్లు పెరిగాయి. పైగా కొడంగల్ కు పక్కనే ఉన్న కర్ణాటకలోని సెడం అనే నియోజకవర్గం నుంచి 11 వేల మంది ఓటర్లు కొడంగల్ లో ఉన్నారు. సెడంలోనూ కొడంగల్ లోనూ 11 వేల మంది ఓటర్లు ఎలా ఉంటారని ప్రశ్నించారు. కొడంగల్ లో ఉన్న డూప్లికేషన్, అదే విధంగా సెడం కు సంబంధించిన 11 వేల ఓట్లు కలిపితే 33 వేల ఓట్లు అవుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో దాదాపు 33 వేల ఓట్ల మెజార్టీతోనే గెలిచారు. అంటే డూప్లికేట్, అక్రమంగా రిజిస్టర్ చేసుకున్న ఓట్లతో గెలుపు, ఓటములు నిర్ణయించబడుతున్నాయి. దీన్ని బట్టి చూస్తే ఎన్నికల సంఘం ముఖ్యమంత్రికి ఏమైనా ఫేవర్ చేసిందా అనే అనుమానం వస్తోంది. రాష్ట్రంలోని రెండు నియోజకవర్గాల్లోనే ఇలా ఉంటే మిగతా నియోజకవర్గాల్లో పరిస్థితి ఏంటీ?కర్ణాటక నుంచి తెలంగాణకు డబ్బులు మాత్రమే కాదు. ఓట్లు కూడా ట్రాన్స్ ఫర్ అయ్యాయా? కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మన దేశంలో వేరే దేశంలో వాళ్లకు ఓట్లు ఉండవద్దని అంటున్నారు. దానికి మేము అంగీకరిస్తాం. కానీ ఒక రాష్ట్రంలో ఓటు ఉన్న వాళ్లకు మరొక రాష్ట్రంలో ఉండవచ్చా? మీరు ఒక రాష్ట్రంలో వేరే దేశ పౌరుడి ఓటు తొలగిస్తే వాళ్లు మరొక రాష్ట్రానికి వచ్చి నమోదు చేసుకోరా? అసలు ఇంటర్ స్టేట్ లో ఓట్ల డూప్లికేషన్ ను ఏరివేసేందుకు ఈసీ దగ్గర మెకనిజమే లేదు. అలాంటప్పుడు 14 వందల కోట్లు పెట్టి ఎస్ఐఆర్ చేయటం వల్ల ప్రయోజనం ఏంటీ? ఈ ఎస్ఐఆర్ ద్వారా దేశంలో డూప్లికేషన్ ఓట్లు ఉండకుండా ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్ నిర్వహించే పరిస్థితి రావాలి. వన్ నేషన్, వన్ ఎలక్షన్, వన్ ఓటు అనే పరిస్థితి ఉండాలి. కచ్చితంగా ఇంటర్ స్టేట్ మైగ్రేషన్, డూప్లికేషన్ అంశంపై దృష్టి పెట్టాలి. అదే విధంగా దేశంలో ఉండే సంచార జాతుల వాళ్లకు ఏ విధంగా ఓటు ఇస్తారో చెప్పాలి? క ఇంట్లో ఉండే వాళ్లందరికీ ఒకే బూత్ లో ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఎస్ఐఆర్ ద్వారా ఇంటర్ స్టేట్ డూప్లికేషన్ ఓట్లను కూడా కట్ చేయాలి. లేదంటే ఎస్ఐఆర్ కు అర్థం ఉండదు. ఎస్ఐఆర్ అనేది పర్మినెంట్ సొల్యూషన్ గా ఉండాలని మేము కోరుతున్నాం. మాలాంటి కొత్త పార్టీకి ఇది చాలా ఇంపార్టెంట్. కచ్చితంగా ఫెయిర్ గా ఎన్నికల జాబితా సిద్ధం చేయాలని ఈసీని కోరుతున్నాం. మేము లేవనెత్తిన ప్రశ్నలన్నింటికీ ఈసీ సమాధానం చెప్పాలని వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

## రైతు ఆశీర్వాద సభలో అందరూ పాల్గోనాలి ఉపముఖ్యమంత్రి భట్టి

**మధిర :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మంగళవారం మధిర నియోజకవర్గంలో నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేయడం జరిగిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. , రైతన్నలకు పెట్టుబడి సాయం అందించే కార్యక్రమంలో ఎలాంటి జాప్యం జరగకూడదన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,కేబినెట్ మంత్రులందరం కలిసి ఒక కీలక నిర్ణయం తీసుకున్నాము. రేపు సాయంత్రం 4:00 గంటలకు హైదరాబాద్లోని శిల్పకళా వేదికలో రైతు భరోసా పంపిణీ సదస్సును లాంఛనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరూ తమ తమ గ్రామాల్లోని రైతు వేదికల ద్వారా ఈ సమావేశంలో ప్రత్యక్షంగా పాల్గొనాలని కోరుతున్నాను. ధిర నియోజకవర్గంలో జరగాల్సిన 'రైతు ఆశీర్వాద సభ'కు సంబంధించిన కొత్త తేదీని వాతావరణ పరిస్థితులు అనుకూలించిన వెంటనే త్వరలో ప్రకటిస్తాము. దుగా రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి, అనంతరం లక్షలాది మంది రైతుల సమక్షంలో మరింత ఘనంగా రైతు ఆశీర్వాద సభను నిర్వహిస్తాం. రైతన్నలకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఈ మార్పులు చేశాము. అందరూ సహకరించాలని కోరుతున్నానని అన్?నారు..

## కాజీపేటలో భారీగా గంజాయి పట్టివేత:

**ఇద్దరు నిందితుల అరెస్ట్ ఆటో సీజ్**

**హనుమకొండ** : హనుమకొండ జిల్లా కాజీపేట పరిధిలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. అరెస్ట్ చేసిన ఇద్దరు నిందితుల నుంచి సుమారు రూ.70,000 విలువైన గంజాయిని, రవాణాకు ఉపయోగించిన ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఘటన వివరాలు:? కాజీపేట ఉమెన్ సబ్–ఇన్‌స్పెక్టర్ ఎస్. మౌనిక కాజీపేట ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కడిపికొండ బ్రిడ్జి కింద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ప్లాస్టిక్ కవర్‌తో కనిపించారు. పోలీసులను చూడగానే వారు పారిపోవడానికి ప్రయత్నించగా, అప్రమత్తమైన సిబ్బంది వారిని వెంబడించి పట్టుకున్నారు.నిందితుల వివరాలు:?విచారణలో నిందితులను ఈ కింది విధంగా గుర్తించారు.?బొల్ల ప్రవీణ్ కుమార్ కడిపికొండ, హనుమకొండ నివాసి వృత్తి డైరీ ఫామ్,మొహమ్మద్ అఫ్జల్ పాషా కాజీపేట నివాసి వృత్తి ఆటో డ్రైవర్,?ఈ కేసులో మరో నిందితుడైన ఎండి సల్మాన్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.మహారాష్ట్ర నుంచి సరఫరా?పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితులు గతంలో స్టైట్ జాన్ స్కూల్‌లో చదువుకున్నప్పటి నుండి గంజాయికి బానిసలయ్యారని తేలింది.

# బిఎల్ఓలు బాధ్యతాయుతంగా ఎస్ఐఆర్ విధులను నిర్వహించాలి

- : నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు..
- : కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్

**అంకుశం న్యూస్ అనంతపురము, జూన్ 29 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో బిఎల్ఓలు బాధ్యతాయుతంగా ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) విధులను నిర్వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పక ఉంటాయని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ హెచ్చరించారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయడం, ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి తీసుకోవడం వాటిని డిజిటలైజేడ్ చేయడం సక్రమంగా చేయాలని, ఇందులో బిఎల్ఓలు నిర్లక్ష్యం వహించరాదన్నారు.

– జిల్లాలో వారం రోజుల కిందట ఎన్యుమరేషన్ ఫారాలు



పంపిణీ చేయడం, ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి తీసుకోవడంకు సంబంధించి ఓటర్లకు పంపిణీ చేసేందుకు ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకోకపోవడం, ఫోన్ ఎత్తకపోవడం, ఫారాలను తీసుకోవడానికి నిరాకరించడంతో కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గంలోని దురదకుంట పంచాయతీ సెక్రెటరీ (బిఎల్ఓ, పోలింగ్ స్టేషన్ నంబర్.116) భానుప్రకాష్, కురుబనహల్లి డిజిటల్ అసిస్టెంట్ (బిఎల్ఓ, పోలింగ్ స్టేషన్ నంబర్.106) రామాంజనేయులు, గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గంలోని గుత్తి మండలం కొజ్జెపల్లి పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ (బిఎల్ఓ, పోలింగ్ స్టేషన్ నంబర్.210) ఎస్. సరస్వతిని ఆయా నియోజకవర్గాల ఈఆర్ఓల నివేదికల మేరకు జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసిన విషయం విదితమే.

– ఈ నేపథ్యంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయడం, ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి తీసుకోవడం వాటిని డిజిటలైజేడ్ చేయడం సక్రమంగా చేయడంపై ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ బిఎల్ఓలతో పురోగతిని సమీక్షించి రోజు వారీ లక్ష్యం చేరుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# రాష్ట్రపతి పర్యటనలో పటిష్ట భద్రత ఎటువంటి లోపాలు ఉండకూడదు

జులై 1 న ... ?సెంట్రల్ యూనివర్సిటీలో రాష్ట్రపతి పర్యటన ...

- పటిష్ట బందోబస్తుపై ఎస్పీ పి.జగదీష్

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూన్ 30:** అనంతపురం జిల్లాలో జులై 1న రాష్ట్రపతి ద్రౌపతి మురుము పర్యటనలో పటిష్ట భద్రతతో వ్యవహరించాలని ఎటువంటి లోపాలు లేకుండా అప్రమత్తంగా ఉండాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు

జులై 1వ తేదీన... లిగౌరవ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జిల్లాలో పర్యటించనున్నారు. బుక్కరాయసముద్రం మండలం జంతలూరు వద్ద సెంట్రల్ యూనివర్సిటీ (కేంద్ర విశ్వవిద్యాలయం) స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. రాష్ట్రపతి పర్యటనను పురస్కరించుకొని జిల్లా పోలీస్ యంత్రాంగం భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా ఈరోజు లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ సెంట్రల్ యూనివర్శిటీ ప్రాంగణంలో పర్యటించి, భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. అనంతరం బందోబస్తు విధుల నిమిత్తం వచ్చిన పోలీస్ అధికారులతో



ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

– సెక్టార్ల వారీగా బ్రీఫింగ్.. ఎస్పీ ఆదేశాలు:

– అప్రమత్తత అవసరం : దేశ ప్రథమ పౌరురాలైన రాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి చిన్నపాటి భద్రతా లోపాలు దొర్లకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఎస్పీ జగదీష్ ఆదేశించారు.

బాధ్యతల అప్పగింత : యూనివర్సిటీ ప్రాంగణం, పరిసరాలను బందోబస్తులో భాగంగా...వివిధ సెక్టార్లుగా విభజించి, ఆయా సెక్టార్ల ఇన్ఛార్జి పోలీస్ అధికారులకు వారి



విధులను, బాధ్యతలను ఎస్పీ గారు స్వయంగా బ్రీఫింగ్ ఇచ్చారు. సమన్వయం : విధుల్లో ఉండే ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ప్రోటోకాల్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం జిల్లా ఎస్పీ జగదీష్ స్పష్టం చేశారు.

– ఈ సమావేశంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి , అదనపు ఎస్పీలు ఎం.నాగభూషణం (పరిపాలన), ఇలియాస్ బాషా ( ఏ.ఆర్ ) మరియు పలువురు డీఎస్పీలు, సి.ఐ లు, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంపనూరు క్షేత్ర అభివృద్ధికి తొలి విరాళం అందజేసిన పరిటాల సునీత

- మొదటి విడతగా రూ.6.70కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- దాతల విరాళాల సేకరణను ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 30: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆత్మకూరు మండలం పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తొలి విరాళాన్ని అందజేశారు. వేలాది మంది భక్తులతో నిత్యం ఆధ్యాత్మిక వాతావరణం కనిపించే పంపనూరు క్షేత్రంలో పలు భవనాల నిర్మాణం, ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టాలని చాలా రోజుల నుంచి ప్రతిపాదన ఉంది. అయితే ఇందుకు భారీ స్థాయిలో నిధులు కావాల్సి ఉందని ఆలయ అధికారులు, అర్చకులు, గ్రామస్థులు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లారు. ఆమె వెంటనే దేవాదాయశాఖ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సునీత చొరవతో ప్రభుత్వం రూ.14.20 కోట్లు నిధులను మంజూరు చేసింది. మొదటి విడతగా 6కోట్ల 70లక్షల రూపాయలు విడుదల చేస్తూ పనులు ప్రారంభించడానికి అనుమతులిచ్చింది. ప్రస్తుతం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులకు మ్యాచింగ్ గ్రాంట్ క్రింద మొదటి విడతగా 1కోటి 34 లక్షలు అవసరం ఉన్న నేపథ్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఆలయ



అభివృద్ధి కోసం మొదటి విరాళాన్ని ఎమ్మెల్యే సునీత అందజేశారు. ఆలయం కోసం దాతలు, ప్రజలు ముందుకొచ్చి తమ వంతు విరాళాలు అందించడం ప్రారంభించారు. అయితే ఇందులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నేరుగా దేవాలయానికి సంబంధించిన అకౌంట్ లో జమ అయ్యేలా స్కానర్ ద్వారా చెల్లింపులు చేపట్టారు. ఈ స్కానర్ ద్వారా ఎమ్మెల్యే సునీత తొలి విరాళాన్ని అందించారు. తొలి రోజే రూ.10లక్షల రూపాయలు విరాళాల్ని దాతలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాతలను ప్రత్యేకంగా అభినందించారు. విరాళాలు నేరుగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి బ్యాంకు ఖాతాకు జమయ్యేలా చేశామన్నారు.





మన దేవాలయాన్ని మనమే అభివృద్ధి చేసుకునే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. త్వరలోనే ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని.. ఆలయ ప్రాశస్త్యం కాపాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఉండే విధంగా పనులు జరుగుతాయని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**అంకుశం న్యూస్ నంద్యాల్ జూన్ 30:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా పేద రోగులు వైద్యం కోసం ఇబ్బంది పడకూడదు అన్న ఉద్దేశ్యంతో తాము సిఫారసు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ ను వెంటనే మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద రోగులకు దేవుడిలాంటి వారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

మంగళవారం నంద్యాల బొమ్మలసత్రం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. కురుకుంల అది లక్ష్మి రూ. 2,13,726 లు, బుర్రరెడ్డిపల్లి, దొర్నిపాడు, కాంద్రె విజయ (మరణం) కాంద్రె రాముడు రూ. 4,07,355 గంజికుంట, మైదుకూరు. కారకుల వరుణ్ తేజ్ రూ. 20,484 లు నీలివీధి, నంద్యాల, నూకల రాఘవేంద్ర రెడ్డి రూ.96,199లు సాయిబాబా పేట, నందికొట్కూరు, అంబటి శేఖర్ రెడ్డి రూ. 92,883 లు ఈర్నపాడు, బండిఆత్మకూరు కంపమల్ల షేక్ రేష్మ రూ.55,000లు తిమ్మాపురం, మహానంది, గుర్రం రామ సుబ్బమ్మ రూ. 65,000 లు మంచాలకట్ట, గడివేముల, సయ్యద్ మీర్ ఎండీ ఇస్మాయిల్ రూ. 55,000 లు ఎన్ జి ఓ కాలనీ, నంద్యాల, పెద్దిరెడ్డి గారు హనీషా రెడ్డి రూ. 41,580 లు లక్ష్మిపురం పగిడ్యాల, షేక్ మహబూబ్ పీరా రూ.51,258లు రామతీర్థం, బనగానపల్లి, లింగాల తేజేశ్వర రెడ్డి రూ.61,709లు, రైతునగరం, నంద్యాల, బోయ మురళీ రూ. 45,795లుకోటపాడు, సిరివెళ్ల, బుషాకు భరత్ కుమార్ రెడ్డి రూ.71,900లు, కానాల, నంద్యాల, ఎస్. ప్రమీలమ్మ రూ.37,551లు, భీమవరం, నంద్యాల, పిట్టల నాగమద్దిలేట్టి (డెత్), పిట్టల జయలక్ష్మమ్మ రూ. 35,800లు తెలుగుపేట, నంద్యాల, నల్లవారి రామక్క రూ. 65,405లు కానాలపల్లి, గోస్పాడు, గండ్ల వరలక్ష్మమ్మ రూ. 1,08600 లు, వాడాల,



నంద్యాల ఎంపీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధితులకు అందజేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

పాములపాడు, ఇలా మొత్తం 17 మంది బాధితులకు రూ. 15,25,245 లక్షల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బాధితులకు అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న బాధితులు సీఎం చంద్రబాబు నాయుడుకు, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడవ రోజు చిన్నారులకు పోలియో డ్రాప్స్....

**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 30:** ధర్మవరం నేసే పేట 15 వార్డులో వార్డు టీడీపి చేనేత నాయకులు పల్లెం కృష్ణ ఆధ్వర్యంలో మూడవ రోజు మంగళవారం చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేశారు.మూడు రోజులు వరుసగా వేయు కార్యక్రమం లో భాగంగా మిగతా చిన్నారులకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేసారు. ధర్మవరం లో మొదటి రోజు 98 శాతశీ విజయవంతం అయింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమం లో ప్రభుత్వ మెడికల్ సిబ్బంది మహిళలు పాల్గొని విజయవంతం చేసారు.



## ధర్మవరం గొడుగు నాగరాజు కు బీజేపీ జిల్లా అధ్యక్షులు జి. ఎమ్. శేఖర్ సత్కారం

**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 30:** బిజెపి సత్య సాయి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ గారు ధర్మవరం పట్టణానికి చెందిన గొడుగు నాగరాజు గారికి డాక్టరేట్ అవార్డు వచ్చిన సందర్భంగా ఆయనకు తమ కార్యాలయం లో సన్మానం చేశారు. ఈ సందర్భంగా గొడుగు నాగరాజు జి ఎమ్ శేఖర్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.బీజేపీ అభివృద్ధి కోసం పార్టీ ప్రతిష్టత కోసం తాను కృషి చేస్తానని గొడుగు నాగరాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## డీస్పీ నరసింగప్పను సన్మానించిన జీఎం శేఖర్



**అంకుశం న్యూస్ గోరంట్ల జూన్ :30:** పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో పని చేసి, పెనుకొండ డీస్పీ గా పని చేస్తున్న నరసింగప్ప మంగళవారం పదవి విరమణ చేయనున్నారు, ఈ సందర్భంగా పెనుకొండ డీస్పీ కార్యాలయంలో బీజేపీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ నరసింగప్ప ని బీజేపీ శ్రేణులతో మర్యాదపూర్వకంగా కలిపారు. ఈ సందర్భంగా నేడు పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆధ్వర్యంలో శాలువకప్పి పూలమానులు వేసి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా జీఎం శేఖర్ మాట్లాడుతూ మీ సేవలు మరువలేనివి నీతి నిజాయితీతో క్రమశిక్షణగా ఉంటూ మంచికి మారుపేరుగా నిలిచారని ఈ సందర్భంగా కొనియాడారు. మీ మిగిలిన జీవితం అంతా మీ కుటుంబం తో సంతోషంగా గడపాలనీ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్, పెనుకొండ బీజేపీ రామకృష్ణ, గోరంట్ల బొట్టు శీను, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మడకశిర డిపోలో ఉద్యోగ విరమణ పొందిన ఏ.పీ.ఎస్.ఆర్టీసీ డ్రైవర్లు రామకృష్ణ మరియు రహంతుల్ల



**అంకుశం న్యూస్ మడకశిర జూన్. 30.:** ఏ.పీ.ఎస్.ఆర్టీసీ.లో సుమారు 30 సంవత్సరాల సుదీర్ఘ సేవల అనంతరం ఈరోజు పదవీ విరమణ పొందిన రామకృష్ణ కి .మరియు రహమతుల్లా .కి ఎన్ఎంయుఏ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఎంయుఏ జోనల్ కార్యదర్శి శ్రీ చెన్నారెడ్డి విచ్చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎన్ఎంయుఏ డిపో కార్యదర్శి కరియప్ప జై సింహ కార్యాలయ సిబ్బంది లక్ష్మీకాంతం సుబ్బయ్య గౌడ్ డి.సి.రంగప్ప మరియు డిపో సిబ్బంది, రామకృష్ణ బంధుమిత్రులు పాల్గొన్నారు



## మునిసిపల్ హైస్కూల్ కు మైకు, కుర్చీలు.. ధర్మవరం లయన్స్ క్లబ్ సహాయం

**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 30:** పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో గల మున్సిపల్ హై స్కూలుకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు ఒక మైకు కుర్చీలను హెడ్మాస్టర్ వెంకటరమణ కు లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఆకులేటి రమేష్ బాబు, కార్యదర్శి నాగేంద్ర, కోశాధికారి వెంకటేష్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైనటువంటి సామాగ్రిని లయన్స్ క్లబ్ ద్వారా అందించడం జరిగిందని తెలిపారు. అనంతరం హెడ్మాస్టర్ లయన్స్ క్లబ్ వారికి పాఠశాల తరపున కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఆంజనేయులు, సూర్యనారాయణ, సీనియర్ లయన్స్ క్లబ్ తరుపున గూడూరు మోహన్ దాస్, ఉట్టి శివప్రసాద్, గోసే రాడా కృష్ణ,కొత్త శ్రీ రాములు,తదితరులు సభ్యులు పాల్గొన్నారు.

